# జనరల్ స్టడీస్

## ఇండియన్ పాలిటీ

### స్థానిక స్వపరిపాలన

**1.** భారతదేశంలో ఏ గ్రామీణ సమాజం స్థానిక స్వపరిపాలన సంస్థల నిర్వహణకు ప్రసిద్ధిగాంచింది?
1) చోళ 2) పాండ్య 3) చేర 4) విజయనగర

**2.** భారతదేశంలో మొదటి మున్సిపల్ వ్యవస్థను ఏ పట్టణంలో ఏర్పాటు చేశారు?
1) కలకత్తా (కోల్‌కతా) 2) బొంబాయి
3) మద్రాసు 4) ఢిల్లీ

**3.** కిందివారిలో ఎవరిని భారతదేశ స్థానిక సంస్థల పితామహుడిగా పరిగణిస్తారు?
1) లార్డ్ లిట్టన్ 2) లార్డ్ రిప్పన్
3) లార్డ్ మేయో 4) లార్డ్ కారన్‌వాలీస్

**4.** బ్రిటిష్ వారి పాలనలో స్థానిక సంస్థలకు సంబంధించిన మొదటి తీర్మానం ఎవరికాలంలో చేశారు?
1) లార్డ్ రిప్పన్ 2) లార్డ్ విలియం బెంటింక్
3) లార్డ్ కారన్‌వాలీస్ 4) లార్డ్ మేయో

**5.** స్థానిక స్వపరిపాలనను ఒక రాష్ట్ర అంశంగా ఏ చట్టంలో ప్రకటించారు?
1) భారత ప్రభుత్వ చట్టం - 1852
2) భారత కౌన్సిల్ చట్టం - 1909
3) భారత ప్రభుత్వం చట్టం - 1919
4) భారత ప్రభుత్వ చట్టం - 1935

**6.** స్వాతంత్ర్యానికి ముందు, భారత సమాజ వికాసానికి అనేక ప్రయోగాలు నిర్వహించారు. కిందివాటిని జతపరచండి.

| | |
|---|---|
| 1) శాంతినికేతన్ ప్రయోగం | ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ |
| 2) బరోడా ప్రయోగం | బి) వి.టి. కృష్ణమాచారి |
| 3) ఫిర్కా ప్రయోగం | సి) టంగుటూరి ప్రకాశం |
| 4) సేవాగ్రామ్ | డి) మహాత్మాగాంధీ |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
3) 1-డి, 2-ఎ, 3-బి, 4-సి
4) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ

**7.** భారత రాజ్యాంగంలోని ఏ అధికరణం స్థానిక స్వపరిపాలనకు పంచాయతీలను ఏర్పాటు చేయాలని పేర్కొంటోంది?
1) అధికరణం - 40 2) అధికరణం - 44
3) అధికరణం - 50 4) అధికరణం - 38

**8.** కిందివాటిలో సామాజికాభివృద్ధి పథకం (1952) ప్రధాన లక్ష్యం ఏమిటి?
1) ప్రాంతం ప్రాతిపదికగా గ్రామీణ ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం
2) ప్రాంతం ప్రాతిపదికగా గ్రామీణ ప్రజల్లో శాస్త్రీయ పరిశుభ్రత పెంపొందించడం
3) ప్రాంతం ప్రాతిపదికగా గ్రామీణ ప్రజల్లో శాస్త్రీయ ఆర్థిక, సాంస్కృతిక అభివృద్ధి పెంపొందించడం
4) ప్రాంతం ప్రాతిపదికగా గ్రామీణ ప్రజల్లో శాస్త్రీయ విద్యాభివృద్ధి సాధించడం

**9.** కిందివాటిలో బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సిఫారసులకు సంబంధించి సరైంది ఏది?
ఎ) మూడంచెల పంచాయతీ వ్యవస్థ ఏర్పాటు
బి) గ్రామస్థాయిల్లో ప్రత్యక్షంగా; సమితి, జిల్లా స్థాయిలో పరోక్ష ఎన్నికలు
సి) జిల్లా పరిషత్‌కి జిల్లా కలెక్టర్‌ను అధ్యక్షుడిగా నియమించడం
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, బి, సి 4) పైవేవీకావు

**10.** కిందివాటిలో అశోక్ మెహతా కమిటీ సిఫారసులకు సంబంధించి సరైనవి?
ఎ) రాజకీయ పార్టీలు అధికారికంగా ఎన్నికల్లో పాల్గొనాలి
బి) రెండంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ
సి) షెడ్యూల్డ్ కులాలు, తెగలకు వారి జనాభా మేరకు రిజర్వేషన్లు కల్పించడం
డి) జిల్లా పరిషత్‌లకు అభివృద్ధి కార్యక్రమాలు బదలాయించడం
1) ఎ, బి, డి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

**11.** కిందివాటిలో ఎల్.ఎం. సింఘ్వి కమిటీ సిఫారసులకు సంబంధించి సరైనవి ఏవి?
ఎ) పంచాయతీ సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించడం
బి) న్యాయ పంచాయతీల ఏర్పాటు
సి) పంచాయతీ ఎన్నికల వివాదాలు పరిష్కరించడానికి ప్రత్యేక ట్రైబ్యునల్ ఏర్పాటు
డి) ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా గ్రామసభను వ్యవస్థీకరించడం
1) ఎ, బి 2) బి, సి, డి
3) ఎ, బి, సి, డి 4) ఎ, బి, సి

**12.** కిందివాటిలో అప్పటి పంచాయతీ వ్యవస్థను 'ప్రజాస్వామ్యం వేళ్లూనుకునే వ్యవస్థగా కాక, వేర్లు లేని వ్యవస్థ'గా (It is not a grassroots democracy, it is a grass without roots) విమర్శించిన కమిటీ ఏది?
1) బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ
2) జి.వి.కె. రావు కమిటీ
3) అశోక్ మెహతా కమిటీ
4) దంతెవాలా కమిటీ

**13.** కిందివాటిలో సరైన జత ఏది?
ఎ) దంతెవాలా కమిటీ - బ్లాక్ లెవెల్ ప్రణాళిక
బి) హనుమంతరావు కమిటీ - జిల్లా ప్రణాళిక
సి) అశోక్ మెహతా కమిటీ - పంచాయతీల రాజ్యాంగ ప్రతిపత్తి
డి) ఎల్.ఎం. సింఘ్వి కమిటీ - రాజకీయ పార్టీలు అధికారికంగా ఎన్నికల్లో పాల్గొనడం
1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, డి

**14.** పంచాయతీరాజ్ వ్యవస్థను మొదటిసారిగా ప్రవేశపెట్టిన రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) రాజస్థాన్
3) పశ్చిమ్ బంగ 4) తమిళనాడు

**15.** ఏ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు రాజ్యాంగ హోదా కల్పించారు?
1) 73, 74 సవరణలు 2) 64, 65 సవరణలు
3) 42, 44 సవరణలు 4) 23, 24 సవరణలు

**16.** తెలంగాణ రాష్ట్రంలో జిల్లా పరిషత్ ఛైర్మన్‌ను ఎలా ఎన్నుకుంటారు?
1) ప్రభుత్వం నామినేట్ చేస్తుంది
2) జిల్లా కలెక్టర్ నామినేట్ చేస్తారు
3) పరోక్ష ఎన్నిక 4) ప్రత్యక్ష ఎన్నిక

appscgroup.blogspot.com

### స్థానిక ప్రభుత్వాలు - అధ్యయన కమిటీలు

| ముఖ్య అధ్యయన సంఘం/ కమిటీ | సంవత్సరం | విషయం |
|---|---|---|
| 1. బల్వంత్ రాయ్ మెహతా | 1957 | సామాజిక అభివృద్ధి పథకం, జాతీయ విస్తరణ సేవల పథకాల సమీక్ష |
| 2. ఆర్.ఆర్. దివాకర్ | 1963 | పంచాయతీ వ్యవస్థలు - గ్రామ సభ పాత్ర |
| 3. దయా చౌబే | 1976 | సమాజ వికాసం - పంచాయతీరాజ్ వ్యవస్థ |
| 4. అశోక్ మెహతా | 1977 | పంచాయతీ సంస్థల పనితీరు |
| 5. జి.వి.కె. రావు | 1985 | పేదరిక నిర్మూలన - పరిపాలన ఏర్పాట్లు |
| 6. ఎల్.ఎం. సింఘ్వి | 1986 | పంచాయతీరాజ్ సంస్థల బలోపేతం |

★ కిందివాటిని జతపరచండి. **జవాబు : 1**

| | |
|---|---|
| 1) సామాజిక అభివృద్ధి పథకం | ఎ) 24 ఏప్రిల్ 1993 |
| 2) జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం | బి) 2 అక్టోబర్ 1952 |
| 3) పంచాయతీరాజ్ వ్యవస్థ | సి) 2 అక్టోబర్ 1953 |
| 4) నూతన పంచాయతీరాజ్ వ్యవస్థ | డి) 2 అక్టోబర్ 1959 |

1) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ   2) 1-సి, 2-బి, 3-డి, 4-ఎ
3) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి   4) 1-ఎ, 2-డి, 3-సి, 4-బి

**17.** భారత రాజ్యాంగం ప్రకారం 'స్థానిక ప్రభుత్వాలు' ఏ జాబితాలో అంశం?
1) కేంద్ర జాబితా
2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా
4) అవశిష్ట జాబితా

**18.** మన రాష్ట్రం (ఆంధ్రప్రదేశ్/ తెలంగాణ)లో అమల్లో ఉన్న స్థానిక సంస్థల వ్యవస్థాక్రమం ఏది?
1) గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్
2) జిల్లా పరిషత్, గ్రామపంచాయతీ, మండల పరిషత్
3) మండల పరిషత్, గ్రామపంచాయతీ, జిల్లా పరిషత్
4) జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామపంచాయతీ

**19.** 73 వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఒక రాష్ట్రంలో ఎంత జనాభా కంటే తక్కువ ఉంటే ఆ రాష్ట్రంలో మాధ్యమిక సంస్థల (మండల పరిషత్) ఏర్పాటు నుంచి మినహాయింపు ఉంది?
1) 2 లక్షలు   2) 20 లక్షలు
3) 25 లక్షలు   4) 30 లక్షలు

**20.** కిందివాటిలో ఏ అంశాన్ని 73 వ రాజ్యాంగ సవరణలో ప్రతిపాదించలేదు?
1) రాష్ట్రాల్లో ఆర్థిక సంఘం ఏర్పాటు చేయడం
2) 33.33 శాతం సీట్లు మహిళలకు కేటాయించడం
3) పంచాయతీరాజ్ వ్యవస్థ రద్దయితే ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహించడం
4) స్థానిక సంస్థల్లో పోటీచేసేందుకు కనీసం 25 సంవత్సరాల వయసు ఉండాలి.

**21.** రాజ్యాంగం 11 వ షెడ్యూల్‌లో పంచాయతీలకు కేటాయించిన విధులు?
1) 18 అంశాలు   2) 19 అంశాలు
3) 39 అంశాలు   4) 29 అంశాలు

**22.** కింది ఏ పద్ధతుల ద్వారా స్థానిక ప్రభుత్వాలకు ఆదాయాలు సమకూరుతాయి?
ఎ) కేంద్ర ప్రభుత్వం సమకూర్చే నిధులు
బి) రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చే నిధులు
సి) ప్రకటనల (Advertisements) పై వచ్చే పన్ను
డి) విరాళాలు
1) ఎ, బి, సి   2) బి, సి, డి
3) ఎ, బి, సి, డి   4) ఎ, సి, డి

**23.** స్థానిక సంస్థల్లో 50 శాతం స్థానాలను మహిళలకు కేటాయించిన మొదటి రాష్ట్రం ఏది?
1) బిహార్   2) రాజస్థాన్
3) కర్ణాటక   4) ఆంధ్రప్రదేశ్

**24.** 11 వ షెడ్యూల్‌లోని 29 అంశాలను స్థానిక ప్రభుత్వాలకు పూర్తిగా బదిలీ చేసిన రాష్ట్రాలు ఏవి?
ఎ) తమిళనాడు   బి) పశ్చిమ్ బంగ
సి) కర్ణాటక   డి) కేరళ
1) ఎ, బి, సి   2) బి, సి, డి
3) సి, డి, ఎ   4) ఎ, బి, సి, డి

**25.** షెడ్యూల్డ్ ప్రాంతాల్లో స్థానిక సంస్థల ఏర్పాటు కోసం పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించిన సంవత్సరం?
1) 1995   2) 1996   3) 1997   4) 1998

**26.** న్యాయ పంచాయతీల ముఖ్య ఉద్దేశం ఏమిటి?
1) గ్రామపంచాయతీలను నిర్వహించడం
2) గ్రామీణ ప్రజలకు త్వరితగతిన, తక్కువ ఖర్చుతో న్యాయాన్ని అందించడం
3) స్థానిక ప్రభుత్వాల ఎన్నికకు సంబంధించిన వివాదాలను పరిష్కరించడం
4) ఏదీకాదు

**27.** రాష్ట్ర స్థాయిలో ఎన్నికల సంఘాన్ని ఎవరు ఏర్పాటు చేస్తారు?
1) రాష్ట్రపతి   2) ముఖ్యమంత్రి
3) ప్రధానమంత్రి   4) గవర్నర్

**28.** నూతన పంచాయతీరాజ్ వ్యవస్థ (73 వ సవరణ ప్రకారం) ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 24 ఏప్రిల్ 1993
2) 24 ఏప్రిల్ 1992
3) 24 ఏప్రిల్ 1991
4) 24 ఏప్రిల్ 1994

**29.** రాజ్యాంగం 12 వ షెడ్యూల్‌లో పట్టణ స్థానిక సంస్థలకు కేటాయించిన విధులు?
1) 29 అంశాలు   2) 39 అంశాలు
3) 18 అంశాలు   4) 28 అంశాలు

**30.** జిల్లా ప్రణాళికా సంఘానికి సంబంధించి కిందివాటిలో ఏది సత్యం?
ఎ) 4/5 వ వంతు సభ్యులను జిల్లా పంచాయతీ, మున్సిపల్ సంస్థలకు ఎన్నికైన సభ్యుల నుంచి ఎన్నుకోవాలి.
బి) సభ్యుల ప్రాతినిధ్యం జిల్లాలో గ్రామీణ, పట్టణ జనాభా నిష్పత్తిలో ఉండాలి.
1) ఎ మాత్రమే   2) బి మాత్రమే
3) ఎ, బి   4) ఏదీకాదు

**31.** రాష్ట్ర స్థాయిలో ఆర్థిక సంఘాన్ని ఎవరు నియమిస్తారు?
1) రాష్ట్రపతి   2) ప్రధానమంత్రి
3) ముఖ్యమంత్రి   4) గవర్నర్

**32.** కంటోన్మెంట్ బోర్డు కార్యనిర్వహణ అధికారిని ఎవరు నియమిస్తారు?
1) రాష్ట్రపతి   2) గవర్నర్
3) రక్షణమంత్రి   4) బోర్డు అధ్యక్షుడు

**33.** పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి కిందివాటిలో ఏది సత్యం?
ఎ) వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో పిలుస్తారు
బి) రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రణలో ఉంటాయి
సి) ఇవి చట్టబద్ధమైన సంస్థలు
1) ఎ, బి   2) బి, సి
3) ఎ, బి, సి   4) ఎ, సి

**34.** నాలుగంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను అమలు చేస్తున్న రాష్ట్రం ఏది?
1) కేరళ   2) ఒడిశా
3) బిహార్   4) పశ్చిమ్ బంగ

**35.** కేంద్రపాలిత ప్రాంతంలోని స్థానిక సంస్థలపై నియంత్రణాధికారం ఎవరికి ఉంటుంది?
1) కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ   2) కేంద్ర హోం శాఖ
3) కేంద్ర రక్షణ శాఖ   4) ఏదీకాదు

**36.** రాజ్యాంగంలోని ఏ అధికరణం ప్రకారం స్థానిక ప్రభుత్వాల కేంద్ర కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు?
1) అధికరణ 263   2) అధికరణ 243
3) అధికరణ 262   4) అధికరణ 234

**37.** కిందివాటిని జతపరచండి.

| | |
|---|---|
| 1) గ్రామసభ | ఎ) 243 - A |
| 2) జిల్లా ప్రణాళికా సంఘం | బి) 243 - ZD |
| 3) మెట్రోపాలిటన్ ప్రణాళికా బోర్డు | సి) 243 - ZE |

1) 1-సి, 2-బి, 3-ఎ   2) 1-బి, 2-ఎ, 3-సి
3) 1-ఎ, 2-సి, 3-బి   4) 1-ఎ, 2-బి, 3-సి

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-1 | 9-3 | 17-2 | 25-2 | 33-3 |
| 2-3 | 10-4 | 18-1 | 26-2 | 34-4 |
| 3-2 | 11-3 | 19-2 | 27-4 | 35-2 |
| 4-4 | 12-2 | 20-4 | 28-1 | 36-1 |
| 5-4 | 13-2 | 21-4 | 29-3 | 37-4. |
| 6-1 | 14-2 | 22-3 | 30-3 | |
| 7-1 | 15-1 | 23-1 | 31-4 | |
| 8-3 | 16-3 | 24-2 | 32-2 | |

appsgroup.blogspot.com